## ఆస్తిపన్ను మొండి బకాయిల వసూలు, సీలు

# కార్యక్రమంలో సబ్ కలెక్టర్

◆ 9 దుకాణాలు, బంకు, ఫంక్షన్ హాళ్లకు సీలు





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 21:-** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ మిర్యాలగూడ పట్టణ పరిధిలో ఆస్తిపన్ను మొండి బకాయిదారుల వసూలు, సీలు కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని ఒక పెట్రోల్ బంకు, ఒక ఫంక్షన్ హాలు, 7 ఇళ్ళు, దుకానాలకు సీలు వేశారు. పట్టణంలోని జొన్నలగడ్డ జానారెడ్డి కాంప్లెక్స్ 9 లక్షలు బకాయి ఉండగా సీలు వేశారు. సయ్యద్ ఖాజా రూ.2.16లక్షలు, ఫ్లై ఓవర్ సమీపంలో హెచ్పి పెట్రోల్ బంకు రూ. 80,000లు బాకీ ఉండగా సీలు వేసిన అనంతరం చెల్లించాడని, ఎం. రాంచందర్ రూ. 2.93లక్షలు, ఎంపిడిఓ జానయ్య రూ. 80,000లు, పాండురంగాచారి రూ. 1.9లక్షలుంటే సీలు, వక్ఫ్ కాంప్లెక్స్ 3.13లక్షలు బాకీ ఉంటే చెల్లిస్తామని చెప్పారని, ఎం. వెంకటఫణి రూ.2.86లక్షలు బాకీ ఉంటే సీలు చేశామని సబ్ కలెక్టర్ అమిత్, మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ సాయంత్రం విలేఖరులకు తెలిపారు. ఆస్తిపన్ను వసూలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. సీలు కార్యక్రమంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మునిసిపల్ డిఇఇ బి. వెంకన్న, ఆర్ఓ జి.జ్ఞానశ్వరి మునిసిపల్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

22 మార్చి ,2025 శనివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## ఆస్తి పన్ను చెల్లించని మొండివారి

# ఆస్తులకే సీలు

◆ కనీసం రూ.10కోట్లు వసూలు చేయకుంటే ఫైనాన్స్ కమిషన్ నిధులు రావు

◆ మొండి వంద మంది రూ. 3కోట్లు బాకీ:సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 21:-** ప్రజలు ఆస్తి పన్ను చెల్లించి మిర్యాలగూడ మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వ 15వ ఫైనాన్స్ కమిషన్ నుండి నిధులు సుమారు 10నుండి 15 కోట్ల రూపాయలు వచ్చేలా చేయాలని, చెల్లించకుంటే అభివృద్ధి కుంటు పడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.అమిత్ నారాయణ్ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ%శీ% ఛాంబర్ లో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం మిర్యాలగూడ మున్సిపాటిలో సుమారు 9 కోట్లరూపాయలు ఆస్తి పన్ను వసూలు చేస్తే 15వ ఫైనాన్స్ కమిషన్ నుండి నిధులు వచ్చాయని ఆయన అన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 7 కోట్ల రూపాయలు వసూలు చేశారని కనీసం మరో 3కోట్ల రూపాయలు వసూలు చేస్తే నిధులు రూ.10 కోట్ల నుండి 15 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆస్తి పన్ను చెల్లించకుంటే నిధులు రాకుండా పోతాయని పట్టణ అభివృద్ధి ఆగిపోతుందని ఆయన అన్నారు. మిర్యాలగూడలో వంద మంది ఆస్తి పన్ను సుమారు 3కోట్ల రూపాయల వరకు చెల్లించని మొండి బకాయిదారులున్నారని వారికి రెడ్ నోటీసు గత 15రోజుల క్రితమే ఇవ్వడం జరిగిందని అయినా స్పందించక పోవడంతో సీలు వేస్తున్నామని ఆయన అన్నారు. పన్నులు చెల్లించని వారు నీటి సరఫరా, పారిశుధ్య, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని అడిగే నైతిక హక్కు కోల్పోతారని ఆయన అన్నారు. పన్నుల వసూలు గురించి ప్రజలు అర్థం చేసుకుని పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు ఉన్నారు.

# దోతిగూడెంలో బర్డ్ ఫ్లూ కలకలం





# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం



2

# దోతిగూడెంలో బర్డ్ ఫ్లూ కలకలం

◆ రక్షణా చర్యలు చేపట్టిన జిల్లా పశు వైద్య సిబ్బంది ◆ సుమారు 52వేల కోళ్లు సోకిన బర్డ్







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 21** భూదాన్ పోచంపల్లి మండలంలో ఒక్కసారిగా బర్డ్ ఫ్లూ కలంకం తో ఉలికి పడింది. జిల్లా పశు వైద్య అధికారి పి జానయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దోతిగూడెం గ్రామంలోని శ్రీనివాస్ రెడ్డి పౌల్ట్రీ ఫారం ని పిట్ట శ్రీనివాస్ రెడ్డి లీజుకు తీసుకొని నిర్వహిస్తుండగా ఈ నెల 12న ఫారం లోని లేయర్ గుడ్లు పెట్టే కోళ్లు ఒకసారిగా 500 మృతి చెందడంతో స్థానిక పశువైద్య అధికారి శ్రీనివాస్ పారాణి సందర్శించి శాంపిల్స్ సేకరించారు. వ్యాధి నిర్ధారణ కోసం మధ్యప్రదేశ్ భూపాల్ లోని వి బి ఆర్ ఐ హై సెక్యూరిటీ ల్యాబ్ కి పంపించారు. ఈ నేపథ్యంలో బర్డ్ ఫ్లో పాజిటివ్ కన్ఫర్మ్ కావడంతో సంబంధిత రిపోర్టుని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ కి అందించడంతో నివారణ చర్యలు నేపథ్యంలో కాగా శుక్రవారం జిల్లా పశు వైద్య సంబంధించిన సిబ్బందితోపాటురెవెన్యూ వైద్య ,పోలీస్ అధికారులు పారానికి చేరుకున్నారు . వారం చుట్టుముట్టు రక్షణ చర్యలను చేపట్టారు. ఈ నేపథ్యంలో 32 లాఫింగ్ లను ఏర్పాటుచేసి ఫారం లో ఉన్న 52,000 కోళ్లతో పాటు 17 వేల గుడ్లు సుమారు 90 టన్నుల కోడి వ్యర్ధాలను ఫీడ్ తొలగించే చర్యలు చేపట్టారు. ఇది మూడు రోజులపాటు ఈ నివారణ చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో చుట్టుపక్కల కిలోమీటర్ల ప్రాంతాన్ని పూర్తిగా శానిటైజషన్ చేయడంతో పాటు నిషిద్ధ ప్రాంతంగా ప్రకటిస్తున్నామని ఆయన తెలిపారు. చర్యలు పూర్తయిన తర్వాత మూడు నెలల వరకు ఫాంని సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని మంచిగా ఉడికించి తినడం ద్వారా బర్డ్ ఫ్లూ మనుషులకు సోకే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఏడి శ్రీనివాస్, గోపిరెడ్డి, ఇందిరా, మోతిలాల్, తో పాటు వివిధ మండలాల పశువైద్యాధికారుల రామచంద్రారెడ్డి, బోగ పృథ్వీరాజ్, ఎమ్మార్రై వెంకట్ రెడ్డి, మండల వైద్యాధికారి శ్రీవాణి, ఏఎస్ఐ సైదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పోచంపల్లి సందర్శించిన ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులు

### చిటికీ కట్టడాన్ని పరిశీలిస్తున్న ఫ్యాషన్ విద్యార్థులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 21** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం హైదరాబాదులోని జెడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో చదువుతున్న నూట ఇరవై మంది విద్యార్థులు చేనేత వస్త్ర కళ పై అధ్యయనం చేయడానికి పోచంపల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చేనేత కార్మికుల గృహాలు తోపాటు కళాపునర్వి హ్యాండ్లూమ్ యూనిటీ వారు సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు రూపొందిస్తున్న చేనేత వస్త్రాలతో పాటు చేనేత పనితీరుని పై వారు అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీ దిశ అధ్యాపకుల ప్రియా సీమన్, శ్వేతా తదితరులు ఉన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

**కోదాడ మార్చి21(నవభూమి ప్రతినిది)** మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆర్థిక సహకారంతో జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ వారి సౌజన్యంతో ఉచిత పశువైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ , వైస్ చైర్మన్ బషీర్ , మార్కెట్ కమిటీ కార్యదర్శి బీవీ రాహుల్ డైరెక్టర్లు కునుకుంట్ల శ్రీనివాసరావు, రాపాని శ్రీను,జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా శ్రీనివాసరావు, డా సురేంద్ర, డా మధు , పశువైద్య సిబ్బంది అరుణ, శ్రీనుప్రసాద్,ఆదినారాయణ రైతులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం







**కోదాడ మార్చి21 (నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగల కలను నెరవేర్చామన్నారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అమర్నాయిని వెంకటేశ్వరరావు, జడ వెంకటేశ్వర్లు,బాలే బోయిన ఏడుకొండలు,పులి సులోచన రావు ,పులి రాజారావు , వేనేపల్లి నరసింహారావు, పోతురాజు నరసయ్య, కన్నెబోయిన సింగరయ్య, బలబోయిన రామారావు, ఎలమర్తి వెంకటనారాయణ, కలకొండ గోపాలరావు, కాసాని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

### పదో తరగతి పరీక్షల కోసం హాజరైన విద్యార్థులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 21** భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు.పురపాలక కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల బాలుర ఉన్నత పాఠశాల కృష్ణవేణి పాఠశాలలో పదో తరగతి పరీక్షల నిర్వహించారు ఈ సందర్భంగా. ఉదయం 8 గంటల నుండి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు మండల వ్యాప్తంగా దూరం ఉన్న కారణంగా రవాణా సౌకర్యం సరిగా లేకపోవడంతో ఆటోలలో,బైకులపై వివిధ మార్గాల ద్వారా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నాం. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మొత్తం 562 మంది విద్యార్థులకు గాను 5621 మంది విద్యార్థులు హాజరుకాగా బాలుర పాఠశాలలో ఒక విద్యార్థి గైహాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రానికి మోత్కూర్ ఎంఈఓ టి.గోపాల్ రెడ్డి స్క్వాడ్ గా పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై పరీక్ష నిర్వహణపై వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

# మిర్యాలగూడలో ఎస్ఎస్సి పరీక్షలు ప్రారంభం

### ఐదుగురు గైర్హాజరు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 21:-** మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎస్సి పరీక్షలు 12 పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం ప్రారంభమాయ్యాయి. ఎలాంటి అవ్వాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి. ఆయా పరీక్ష కేంద్రాల్లో సుమారు 2737 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2732 మంది హాజరయ్యారు, ఐదుగురు గైర్ హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోగా ఆయా కేంద్రాల గేటు వద్ద పరీక్ష సిబ్బంది, పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో జీరాక్స్ సెంటర్ లు మూసి ఉంచిచారు. డిఎస్పీ కె. రాజశేఖరరాజు పర్యవేక్షణలో పోలీసు బందోబస్తూ నిర్వహించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్య పనులు మునిసిపల్ అధికారులు చేపట్టారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు.





# ఎస్ఎస్సి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్





**మిర్యాలగూడ మార్చి 21:-** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని ఆయా తరగతి గదులను తిరిగి పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్స శిబిరంలో ఓఆర్ఎస్ పాకెట్లు ఉన్నాయా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సేవాలందించాలని ఆయన కోరారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు, మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్, ప్రధానో పాధ్యాయులు ధర్మానాయక్ లున్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక



**కోదాడ మార్చి21(నవభూమి ప్రతినిది)** మండల పరిధిలోని రామలక్ష్మిపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా కొప్పుల సుబ్బారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ అన్నెం నరసింహారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి ల ను ఎందుకు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు 22న పాదయాత్ర

### సీపీఎమ్ నేతలు మల్లేష్, వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ మార్చి 21:-** సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా ఈ నెల 22న చేపట్టే పాదయాత్ర విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు డి. మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వి. వెంకటేశ్వర్లు కోరారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్నటువంటి బైపాస్ రోడ్డులో నాలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగి దాదాపు ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి పనులు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు ఆయా జంక్షన్ల వద్ద జరుగుతు ఉన్నాయన్నారు. అనేకమంది సామాన్య ప్రజానీకం వారి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.. నిరసిస్తూ రేపు ఉదయం 9 గంటలకు వై జంక్షన్ నుండి ఈదులగూడెం సుందరయ్య విగ్రహం వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయడానికి మిర్యాలగూడ నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఉదయం 8:30 నిమిషాల లోపు ఎర్రచొక్కాలు ధరించి పార్టీ ఆఫీసుకు చేరుకోవాలన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి





**కోదాడ మార్చి 21(నవభూమి ప్రతినిధి)** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లతీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, అమరనాయిని వెంకటేశ్వరరావు, భాషాబోయిన భాస్కర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# గణపవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**కోదాడ మార్చి21 (నవభూమి ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని పార్టీ కార్యాలయ ఆవరణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, అమర్నాయిని వెంకటేశ్వరరావు, నారపురెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రసాద్, బండి చినకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



